# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

శుక్రవారం 6, మార్చి 2026


## గురుకులంలో విద్యార్థి అదృశ్యం..

# కరీంనగర్‌లో ప్రత్యక్షం



- మహాత్మాగాంధీ జ్యోతిబాపూలే గురుకుల యాజమాన్య నిర్లక్ష్యం
- నిద్రావస్థలో అధికారులు, భయాందోళనలో తల్లిదండ్రులు

**చెన్నూరు, మార్చి 5, ప్రభాతవార్త**

గురుకుల పాఠశాలలో యాజమాన్యం నిరక్ష్యాన్లికి ఒక విద్యార్థి కుటుంబం కన్నీరు మున్నీరు అయింది. తమ కొడుకు ఎక్కడ ఉన్నాడు అని అడిగే వరకు గురుకుల పాఠశాల యాజమాన్యం చెప్పక పోవడం, విషయాన్ని కప్పి పుచ్చుకునేటట్లుగా వ్యవహరించిన తీరు ఆ తల్లిదండ్రుల గుండెలు పగిలేలా చేసింది. వివరాల్లోకి వెళితే మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని మహాత్మాగాంధీ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి పెద్దపోలు నాగ జనార్ధన్ పాఠశాల నుండి అదృశ్యమయ్యాడు. తమ కొడుకును చూడటానికి వచ్చిన తల్లిదండ్రులు మా కొడుకు ఎక్కడ అని అడిగేసరికి యాజమాన్యం చెప్పిన సమాధానాలకు ఆ తల్లిదండ్రులు గుండెలు పగిలేలా ఏడ్చారు. తమ కొడుకు ఎటు వెళ్ళిపోయాడు, క్షేమంగా ఉన్నాడా, ఎక్కడ ఉన్నాడో తెలియక గుండెలు పగిలేలా ఏడ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య నిర్లక్ష్యం వలన తమ కొడుకు అదృశ్యం అయ్యాడని రోదించారు. పాఠశాల ముందు బైఠాయించి మా కొడుకు ఎక్కడ ఉన్నాడో తీసుకురావాలని ధర్నా నిర్వహించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పట్టణ సీఐ. బన్సీలాల్, ఎస్సై సుబ్బారావు విద్యార్థి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి, వారిని ఓదార్చారు. సీసీ కెమెరాల పుటేజీలు చూసినప్పటికీ ఎలాంటి ఫలితం రాలేదు. చివరికి తనిఖీలు నిర్వహించి సమాచార మాధ్యమాల ద్వారా విద్యార్థి ఎక్కడ ఉన్నాడో తెలుసుకునే ప్రయత్నం చేశారు. మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో విద్యార్థి నాగవర్ధన్ తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి నేను కరీంనగర్‌లో నా స్నేహితుని పుట్టినరోజు వేడుకకు వచ్చానని తెలుపడం వారు ఊపిరి పీల్చుకున్నారు. కరీంనగర్ వెళ్లిన పోలీసులు విద్యార్థిని తీసుకువచ్చి పేరెంట్స్ కు అప్పగించారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించిన గురుకుల పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పలు సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని

# పకడ్బందీగా నిర్వహించాలి



- యువరాజు మర్మాట్

**ఉట్నూర్, మార్చి 5, ప్రభాతవార్త**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అన్ని ఆశ్రమ పాఠశాలలో నిర్వహించాలని గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ పేర్కొన్నారు గురువారం ఐటీడీఏ క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం మందిరంలో డిటిడిఓ,ఏటీడీవోలు, హెచ్ డబ్ల్యు ఓ ల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 ప్రత్యేక కార్యక్రమం ప్రాజెక్టు అధికారి సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ నెల 6 నుండి జూన్ 12 వరకు 99



రోజుల కార్యచరణ పై 99 రోజుల కార్యక్రమం ప్రధానంగా 10 అంశములపై కొనసాగుతుందని మార్చి 6 నుండి 15 వరకు ఆశ్రమ పాఠశాలలోని డార్మెంటరీ కిచెన్ ఆశ్రమ పాఠశాలలో పరిసరాలు స్టాక్ రూములు పరిశుభ్రంగా చేయాలని పనికిరాని పాత వస్తువులను ప్రోగు చేసి వేలం వాటి డబ్బులతో పాఠశాలలో రిపేర్ మెయింటెనెన్స్ చేయబడుతుందని తెలిపారు స్టాక్ రూములలో ఎలుకలు బొద్దింకలు కీటకాలు లేకుండా చూడాలని పాడైన పప్పులు సరుకులు బియ్యం జిసిసి పంపించడం జరుగుతుందన్నారు ఈ ప్రక్రియలో ఏమైనా పొరపాట్లు జరుగుతే ప్రధానోపాధ్యాయులు అదే బాధ్యత ఉంటుందన్నారు పాఠశాలల ఆవరణలో ఎటువంటి చెత్తాచెదారం లేకుండా చూడాలని ప్రతి ఆశ్రమ పాఠశాలలకు ప్రత్యేక అధికారులను నియమించడం మిగతా 2లో..

# అధికారులతో సమీక్ష

**ఆసిఫాబాద్, మార్చి 5, ప్రభాతవార్త**



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందిగా చేపట్టాలని కలెక్టర్ కె. హరిత పేర్కొన్నారు. ప్రజపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణపై గురువారం అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో, కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలపై ఈ నెల 6 నుండి జూన్ 12 వరకు క్షేత్ర స్థాయిలో 99 రోజుల కార్యాచరనపై వివిధ శాఖల అద్వర్యంలో చేపట్టవలసిన కార్యక్రమాల పై కార్యాచరణ రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమము ప్రధానంగా 10 అంశాలపై కొనసాగుతుందని, మార్చి 6 నుండి 15 వరకు గ్రామాలు, మున్సిపాలిటీల్లో చేపట్టే ప్రభుత్వ కార్యక్రమాలలో పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. పెండింగ్ ఫైళ్ళ పరిష్కార కార్యక్రమమ చేపట్టాలని, మార్చి 8న ప్రపంచ మహిళా దినోత్సవమును ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ ప్రజపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమములో శాసన సభ్యులు, శాసన మండల సభ్యులు, మున్సిపల్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, సర్పంచులు, వార్డు సభ్యుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ముఖ్యంగా గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ లో వున్న ఫైళ్ళ క్లియరెన్స్, ఆరోగ్యం, రహదారి బద్రతలో భాగంగా అరైవ్ అలైవ్, కార్యక్రమము, సంక్షేమం, పిల్లల భద్రత, డ్రగ్స్‌కు మిగతా 2లో..



## సిర్గాపూర్‌లో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్

# 52 ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలు సీజ్

**దిలావర్‌పూర్, మార్చి 5, ప్రభాతవార్త:**

నేరాల నియంత్రణ, భద్రత కోసం పోలీసులు ప్రజలతో నేరుగా మమేక మయ్యేందుకే కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం చేపట్టినట్లు ఏఎస్పి సాయికిరణ్ అన్నారు. గురువారం దిలావర్‌పూర్ మండలం సిర్గాపూర్ గ్రామంలో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారన్నారు. దీనిలో భాగంగా సరైన పత్రాలు లేని 52 ద్విచక్ర వాహనాలు మిగతా 2లో..

# పారిశుధ్య నిర్వహణ ప్రతిఒక్కరి బాధ్యత..



- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్, మార్చి 5, ప్రభాతవార్త**

పారిశుధ్య నిర్వహణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ ప్రాంతంలో గల 32వ డివిజన్‌లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్ డిప్యూటీ మేయర్ చల్ల రమ్యలతో కలిసి మంచిర్యాల శుభ్రత ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుద్ధం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని మిగతా 2లో..

# పారిశుధ్య నిర్వహణ ప్రతిఒక్కరి బాధ్యత..

(మొదటిపేజీ తరువాయి)

కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు మంజూరు చేయడం జరిగిందని, వచ్చే 99 రోజులలో కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసే విధంగా కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో మాత్రమే కాకుండా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, పారిశుధ్య మాత్రమే కాకుండా ఆ ఏ కార్యాలయాలలో పెండింగ్‌లో ఉన్న జనన, మరణ, భవన నిర్మాణ, ఇతర ధ్రువపత్రాలకు సంబంధించి ఫైళ్ళ క్లియరెన్స్ కొరకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అధికారులు, సిబ్బంది ప్రజాప్రతినిధులను, ప్రజలను భాగస్వామ్యం చేసుకుంటూ పనులను పూర్తి చేయాలని తెలిపారు. పారిశుధ్య సిబ్బంది ప్రతిరోజూ ప్రతి ఇంటింటి నుండి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలించాలని, ఉపయోగకరమైన చెత్తను వేరు చేసి సెగ్రిగేషన్ షెడ్‌కు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గృహాలు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలలో చెత్తను రోడ్డుపై, మురుగు కాలువలలో వేసినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రోడ్లు, మురుగు కాలువలు శుభ్రం చేయడం, వీధి దీపాల మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నట్లయితే కార్యక్రమం విజయవంతం అవుతుందని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో శుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేసి అందరికీ ఆదర్శంగా నిలవాలని తెలిపారు. నస్పూర్ మండలం తీగల్‌పహాడ్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మాట్లాడుతూ శుభ్రత కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్‌లలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం జరుగుతుందని, మున్సిపల్, విద్యుత్, త్రాగునీరు సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ముందు రోజు డివిజన్లో పర్యటించి నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని ఫంక్షన్ హాల్ లు, హాస్పిటల్ లు, వ్యాపార సముదాయాలు, మద్యం దుకాణాల నిర్వాహకులు శుభ్రత విషయంలో నిబంధనలు పాటించాలని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో విద్యార్థి అదృశ్యం.. కరీంనగర్‌లో ప్రత్యక్షం

(మొదటిపేజీ తరువాయి)

అడ్డుకట్ట, రైతు సంక్షేమం, వ్యవసాయం, విద్య, యువత క్రీడలు,మహిళ సంక్షేమం, పర్యావరణంపై కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి 99 రోజుల ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం.డెవిడ్, వివిధ శాఖల అధికారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతుందన్నారు పాఠశాలలకు జిల్లా కలెక్టర్ ప్రాజెక్టు అధికారి ఎప్పుడైనా తనిఖీలు చేయవచ్చని సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు పోటీ పరీక్షలకు అనుగుణంగా విద్యార్థులను గుర్తించి కాలేజీ ప్రిన్సిపల్ హెచ్ డబ్ల్యు ఓ లు పీఎంహెచ్ఎస్ విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ పిల్లలకు కల్పించుచు తద్వారా ఉపాధి పొందిన వారిని చూపించాలని తెలిపారు పదవ తరగతి పరీక్ష లు రాయబోవు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా ప్రోత్సహించాలని అన్నారు బడిబాట కార్యక్రమంలో భాగంగా ఏ ఒక్క విద్యార్థిని విద్యార్థి బడి బయట లేకుండా బడిలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు పాల్గొన్నారు.

## సిర్గాపూర్‌లో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్

## 52 ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలు సీజ్

(మొదటిపేజీ తరువాయి)

ఆరు ఆటోలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తే సరైన పత్రాలు కలిగిన వాహనాలను నడపాలని తెలిపారు. హెల్మెట్ లేకుండా రోడ్డు ఎక్కద్దని వారు సూచించారు. అనంతరం రోడ్డు భద్రతా నియమాలు, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు, సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్పై రవీందర్, నిర్యల్ రూరల్ ఎస్సై లింబాద్రి, సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్, నర్సాపూర్(జి) ఎస్సై గణేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిరికొండ ప్రభుత్వ పాఠశాలలో వైభవంగా సైన్స్ వేడుకలు

**సిరికొండ, మార్చి 05, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం వైజ్ఞానిక ప్రదర్శన అట్టహాసంగా జరిగింది. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థులు తమ మేధస్సుతో రూపొందించిన రోబోటిక్స్, పునరుత్పాదక ఇంధన వనరులు, అంతరిక్ష విజ్ఞానం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై నమూనాలను ప్రదర్శించారు. ముఖ్యంగా గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు రూపొందించిన ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సేంద్రీయ ఎరువుల నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇటీవల సిరికొండలో జరిగిన వన్యప్రాణి సంరక్షణ ర్యాలీ స్ఫూర్తితో కొందరు విద్యార్థులు అడవుల రక్షణపై అద్భుతమైన చార్టులు, నమూనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఇటీవలే నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని ఎంతగానో పెంచాయని కొనియాడారు. విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉండి విజ్ఞానశాస్త్రం పట్ల మక్కువ పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఇచ్చిన పిలుపును గుర్తుచేశారు. ఉత్తమ నమూనాలను ప్రదర్శించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ప్రశంసా పత్రాలను, బహుమతులను అందజేశారు. ఈ వేడుకలో పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## వేం నరేందర్‌రెడ్డికి అభినందనలు తెలిపిన పత్తిరెడ్డి

**సారంగాపూర్, మార్చి 05, ప్రభాతవార్త:**



తెలంగాణ నుండి రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని హైదరాబాద్‌లో మాజీ జెడ్‌పీటీసీల ఫోరం అధ్యక్షుడు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. నరేందర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా నాయకులు, మండల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 11న జాతీయ లోక్ అదాలత్ సమన్వయ సమావేశాలు

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వీరయ్య**

**ఆసిఫాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:**

రాజీమార్గం ద్వారా కేసుల పరిష్కారం కోసం సెప్టెంబర్ 28వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కోసం సమన్వయ సమావేశంను నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎ వీరయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11న సాయంత్రం 4 గంటలకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సభ్యులు, బీమా సంస్థల స్టాండింగ్ కౌన్సిల్ ప్రతినిధులతో, 4.30 గంటలకు పోలీసు, ఆబ్కారీ, అటవీ శాఖల అధికారులతో జిల్లా కేంద్రంలోని జిల్లా న్యాయస్థానం భవనంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో క్రిమినల్, సివిల్, ప్రీ లిటిగేషన్, బ్యాంకింగ్, విద్యుత్, భూసమస్యల కేసులు, వివాహం, కుటుంబ కలహాల కేసులు, మోటార్ వెహికల్ ప్రమాద కేసులు, ఎన్ఐ యాక్ట్, చిట్ ఫండ్, చెక్ బౌన్స్ కేసులతో పాటు ఇతర కాంపౌండబుల్ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించేందుకు అందరూ సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

## నేడే ఉచిత వైద్య శిబిరం

**సారంగాపూర్, మార్చి 05, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ శిబిరానికి గైనకాలజిస్ట్, చిన్న పిల్లల వైద్యులు, కంటి వైద్యులు, ఎముకల వైద్యులు, జనరల్ ఫిజీషియన్, దంత వైద్యులు రానున్నారు. రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. మండలంలోని ఆశా కార్యకర్తలు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్లు, ఎంఎల్ హెచ్‌పీలు గ్రామాల్లోని ప్రజలందరికీ సమాచారం అందించి, వారు శిబిరానికి హాజరయ్యేలా చూడాలని మండల వైద్యాధికారి తెలిపారు. అన్ని రకాల అనారోగ్య సమస్యలకు ఇక్కడ పరిష్కారం లభిస్తుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## గ్రామాల్లో మెరుగైన పారిశుద్ధ్యం నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్**

**నిర్మల్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:**



గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిరోజూ మెరుగైన పారిశుద్ధ్యం కొనసాగించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా మామడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపట్టిన పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసుపత్రి ప్రాంగణంలోని పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగించి మొత్తం శుభ్రంగా తీర్చిదిద్దాలని వివరించారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని అధికారులకు సూచించారు.

## సీసీటీవీ కెమెరాల ఏర్పాటు

**ఇచ్చోడ, మార్చి 06, ప్రభాతవార్త:**



జిల్లా వ్యాప్తంగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ఒక ఉద్యమంలా కొనసాగాలన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఇచ్చోడ మండలం ముక్రాకె గ్రామంలో 6 నూతన సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీ ప్రతినిధుల సహకారంతో గ్రామంలోని ముఖ్య ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఈ కెమెరాలను ఇచ్చోడ ఎస్‌హెచ్‌ఓ బండారి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో శాంతి భద్రతలను కాపాడటంతో పాటు దొంగతనాలు, ఇతర నేరాలను అరికట్టడానికి ఈ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఒక సీసీటీవీ కెమెరా వందమంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రజలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ గ్రామాలు, కాలనీలు, వ్యాపార సంస్థల వద్ద కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నేరాలు జరిగినప్పుడు నిందితులను త్వరగా గుర్తించి పట్టుకోవడంలో ఈ సాంకేతిక కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ గైక్వాడ్ జైపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పట్టణ వాసులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలి: కలెక్టర్

**నిర్మల్, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:**

పట్టణ వాసులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. నిర్మల్ పట్టణంలోని బుధవార్‌పేట్ 38వ వార్డులో ఆకస్మికంగా పర్యటించి, పారిశుధ్య పనులు, త్రాగునీటి వసతి, తదితర సౌకర్యాలను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడుతూ, వారికి రోజు తాగునీరు అందుతుందో లేదో, పారిశుధ్య పనులు చేపడుతున్నారో లేదో వారిని అడిగి తెలుసుకున్నారు. ఇండ్లలో తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి, చెత్త వాహనాలకు అందివ్వాలని పేర్కొన్నారు. అనంతరం కేజీబీవీలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందాలని, అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పాఠశాల మెస్ నిర్వహణను పరిశీలించి, విద్యార్థులతో ముఖాముఖి సంభాషించారు. ప్రణాళికాబద్ధంగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను ప్రోత్సహించారు.



# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి

**★ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**నస్పూర్, మార్చి 5, ప్రభాతవార్త**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా రూపొందించి పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య తో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులతో 99 రోజుల ప్రణాళిక రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్లలో పోషణ ప్రణాళిక అమలు, డ్రాప్ అవుట్ పిల్లలను తిరిగి తీసుకురావడం, సామ్, మామ్ పిల్లల గుర్తింపు, సంబంధిత అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. జిల్లా వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్ తెగల, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు వారి ఆధ్వర్యంలోని సంక్షేమ వసతి గృహాలలో పారిశుద్ధం, ఉపకార వేతనాలు, డైట్ చార్జీల పెంపుపై అవగాహన కల్పించడం, పిల్లల హాజరు శాతం పెంచడం, ఆయా శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పథకాలపై అవగాహన కల్పించడం, లబ్ధిదారులను గుర్తించడం అంశాలపై కార్యచరణ రూపొందించాలని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నూతన సబ్ స్టేషన్‌ల ఏర్పాటు, గృహ జ్యోతి పథకం అమలు, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రోగ్రెసివ్ ఫార్మర్స్ గుర్తింపు, సందర్శన, భూసార ఆరోగ్య కార్డు, పంట మార్పిడి, సోలార్ పంపుల ఏర్పాటు, రైతులతో శాస్త్రవేత్తల సమావేశం, పప్పుధాన్యాల పంటలను ప్రోత్సహించడం వంటి అంశాలపై ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శిశు మరణాల నియంత్రణ, ఆసుపత్రులలో ప్రసవాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, బస్తీ దవాఖానలు, పాఠశాలల సందర్శన, ప్రభుత్వ వైద్యశాలలు, నాణ్యత ప్రమాణాలు పెంపొందించడం, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం, డ్రగ్ కంట్రోల్ రెగ్యులేటరీ, డిజిటల్ హెల్త్ కార్డ్స్ జారీ చేయడం, హెచ్‌పివి వ్యాక్సినేషన్ తదితర అంశాలపై పకడ్బందీగా కార్యచరణ రూపొందించాలని తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ, త్రాగునీరు, పన్నుల వసూలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాల నిర్వహణ, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ వంటి అంశాలు, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కూలీల నిర్వహణ, మెటీరియల్ కాంపోనెంట్ వినియోగం, మూత్రశాలలు, కిచెన్ షెడ్ల నిర్మాణం, ప్లాంటేషన్ ప్రోగ్రాం, సామాజిక ఇంకుడు గుంతల నిర్వహణ, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పేరెంట్ టీచర్ సమన్వయ సమావేశం, అసంపూర్తిగా ఉన్న నిర్మాణాల పురోగతి, మండల స్థాయిలో సౌకర్యాల కల్పన తదితర అంశాలపై కార్యచరణ రూపొందించాలని తెలిపారు. గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరితగతిన పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించాలని, రవాణా శాఖ ఆధ్వర్యంలో కంటిచూపు పరీక్షలు నిర్వహణ, ఎక్కువ సంఖ్యలో వాహనాలు ఆగే ప్రదేశాలలో డ్రైవర్లకు అవగాహన కల్పించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠినంగా వ్యవహరించడం, రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడం, జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో చేయబడిన నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ వివరాలు, గ్రామపంచాయతీ, మున్సిపల్ వార్డుల వారిగా వివారాలతో సిద్ధం చేయాలని తెలిపారు. జిల్లా అధికారులు తమ పరిధిలోని కార్యాలయంలో, కార్యాలయాల పరిసరాలలో పారిశుధ్యం నిర్వహణ, పెండింగ్‌లో ఉన్న ఫైల్స్ క్లియర్ చేయడం వంటి వాటిని పూర్తి చేయాలని, అంతర్గత సమావేశాలు నిర్వహించి 99 రోజుల ప్రణాళిక తయారు చేసి, పక్కాగా అమలు అయ్యేలా సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



త్రో బాల్ ఆటల పోటీలో పాల్గొన్న మహిళలు

## అలరించిన మహిళల ఆటల పోటీలు

**తాండూర్, మార్చి 5, ప్రభాతవార్త :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో తాండూర్ మండలం మాదారం టౌన్షిప్ లోని కమ్యూనిటీ హాల్ ఆవరణలో గురువారం సాయంత్రం మహిళలకు, బాలికలకు నిర్వహించిన ఆటల పోటీలు అలరించాయి. బాల్ ఇన్ బాస్కెట్, త్రో బాల్, మ్యూజికల్ బాల్ పోటీలలో మహిళలు, బాలికలు ఉత్సాహంగా పాల్గొని ఆడారు. బాల్ ఇన్ బాస్కెట్ పోటీలో బండారి సురేఖ, జే. విమల, త్రో బాల్ పోటీలో సిరికొండ మోనిక, గోలేటి శైలజ, మ్యూజికల్ బాల్ పోటీలో జే. లావణ్య, కే. మీనా ప్రథమ, ద్వితీయ స్థానాలలో విజేతలుగా నిలిచారు. విజేతలకు ఈనెల 8న గోలేటిలో జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



బకాయిలను స్వీకరిస్తున్న మున్సిపల్ కమిషనర్ గజానంద్

## పన్నులు సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకరించాలి

**ఆసిఫాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:**

ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్లో ఉన్న ఇంటి, ఇతర పన్నులను సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమీషనర్ గజానంద్ కోరారు. గురువారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డులో ఇంటింటికి వెళ్తూ యజమానుల వద్ద నుండి బకాయి పన్నులను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 20 వార్డుల్లో పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నామని, దోమల నివారణకు ఫాగింగ్ చేస్తున్నామని, ఇతర సమస్యలను కూడా వీలైనంత త్వరగా పాలకవర్గం సహకారంతో పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## అగర్ గూడలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**పెంచికల్ పేట్, మార్చి 5, ప్రభాతవార్త :**

గ్రామీణ ప్రాంత యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని సర్పంచ్ అల్లూరి రాజేశ్వరి అన్నారు. మండలంలోని అగర్ గూడ గ్రామంలో ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ జెడ్పిటిసి సరిత రాజన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడాల్లోను రాణించాలని సూచించారు. యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ఎమ్మెల్సీ, మాజీ జెడ్పిటిసి చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వినోద్, పెంచికల్ పేట్ సర్పంచ్ ఉస్మాన్, మాజీ సర్పంచులు భుజంగా రావు, చంద్రమోళి, నాయకులు చంద్రకాంత్, సకారం, అంజన్న, శ్రీను, శంకర్ గౌడ్, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ రాజేశ్వరి

## యెంధా గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహణ

**ఉట్నూర్, మార్చి 5, ప్రభాతవార్త :**

ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఉట్నూర్ మండలం లోని యెంధా గ్రామంలో పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఉట్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం ప్రసాద్ ఆధ్వర్యంలో ఉట్నూర్ ఎస్సై గుంపుల విజయ్ , ఇందరవెల్లి ఎస్సై సాయన్న , నార్నూర్ ఎస్సై శ్రీ సాయి తో పాటు 18 మంది పోలీసు సిబ్బందితో గ్రామంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అక్రమంగా తయారు చేస్తున్న గుడుంబాపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహించగా 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే నంబర్ ప్లేట్లు లేకుండా సంచరిస్తున్న 5 మోటార్ సైకిళ్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామస్థులతో సమావేశమై గుడుంబా తయారీ, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు. ప్రజలు ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ప్రజల రక్షణ, భద్రత కోసం ఇటువంటి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు (కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు) కొనసాగుతాయని తెలిపారు.



అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించిన్న ఉట్నూర్ సిఐ ఎం ప్రసాద్

## ఇన్స్పైర్ మానక్ అవార్డుకు మందమర్రి విద్యార్థి ఎంపిక

**- టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.జె.సి-బి, మంచిర్యాల విద్యార్థి రామ్ చరణ్ ప్రతిభ**

**మందమర్రి, మార్చి 5, ప్రభాతవార్త**




విజ్ఞాన, సాంకేతిక రంగంలో విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వ విజ్ఞాన సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇన్స్పైర్ మానక్ అవార్డు – 2025–26కు టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.జె.సి–బి, మంచిర్యాల పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి ముప్పిడి రామ్ చరణ్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. మందమర్రి పట్టణానికి చెందిన పాల వ్యాపారి మల్లేష్ – సరిత దంపతుల కుమారుడైన రామ్ చరణ్, తన వినూత్న ఆలోచనతో ఈ ప్రతిష్టాత్మక పథకానికి ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. విజ్ఞాన, సాంకేతిక శాఖ నిర్వహిస్తున్న ఈ పథకం ద్వారా పాఠశాల విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, ఆవిష్కరణలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఉంది. ఎంపికలో భాగంగా రామ్ చరణ్ సమర్పించిన వినూత్న ఆలోచన ఆధారంగా శాస్త్ర ప్రాజెక్ట్ లేదా మోడల్ రూపొందించేందుకు రూ.10,000 మొత్తాన్ని విద్యార్థి బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నారు. జాతీయ స్థాయి కార్యక్రమానికి తమ పాఠశాల విద్యార్థి ఎంపిక కావడం గర్వకారణమని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ విజయం విద్యార్థుల్లో శాస్త్రీయ సృజనాత్మకతను పెంపొందించేందుకు పాఠశాల అందిస్తున్న ప్రోత్సాహాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. రాబోయే జిల్లా స్థాయి ఎగ్జిబిషన్ అండ్ ప్రాజెక్ట్ కాంపిటీషన్ లో కూడా రామ్ చరణ్ చురుకుగా పాల్గొని పాఠశాలకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థి ముప్పిడి రామ్ చరణ్‌తో పాటు గైడ్ టీచర్ కె. రాజేశ్వర్ పీజీటీ ఫిజికల్ సైన్స్ ను పాఠశాల తరఫున అభినందించారు.

# సమ్మర్ క్యాంపు నిధులు త్వరగా ఇప్పించండి

**- జిల్లా విద్యాశాఖ అధికారికి విన్నవించిన తెలంగాణ స్టేట్ గజిటెడ్ హెచ్ఎంఎస్ అసోసియేషన్**

కాగజ్‌నగర్ రూరల్, మార్చి 5, ప్రభాతవార్త

గత వేసవి నెలలో నిర్వహించిన అన్ని ఉన్నత పాఠశాల సమ్మర్ క్యాంపు నిధులు త్వరగా ఇప్పించాలని కోరుతూ అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారికి విన్నవించిన తెలంగాణ స్టేట్ గజిటెడ్ హెచ్ఎంఎస్ అసోసియేషన్ అధ్యక్షులు పర్శ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి రాథోడ్ సుభాష్‌లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మర్ క్యాంపు నిధులు సమగ్ర శిక్ష కేబీ ఆసిఫాబాద్ అధికారులు వాపస్ పంపించారని ఆసిఫాబాద్ జిల్లాలోని 50 ఉన్నత పాఠశాలలో గత వేసవి లో సమ్మర్ క్యాంపులను ప్రభుత్వం ఆదేశాల మేరకు జిహెచ్ఎంలు 15 రోజులు 1-5-2025 నుండి 15-5-2025 వరకు సమర్థవంతంగా నిర్వహించి బిల్లులను జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఇవ్వడం జరిగిందన్నారు. విద్యాశాఖ నుంచి ప్రతి పాఠశాలకు సుమారు 50 వేల చొప్పున 25 లక్షలు మంజూరు అయినవి సమగ్ర శిక్ష అధికారులు అవగాహన లేక వాపస్ పంపించారని, టీఎస్ జిహెచ్ఎంసి కేబీ జిల్లా నుండి రాష్ట్ర శాఖకు, సమగ్ర శిక్ష అధికారులకు ప్రాతినిత్యం చేయగా మళ్లీ అన్ని బిల్లులు మీ ద్వారా పంపిస్తే చెల్లిస్తామని చెప్పడం జరిగిందన్నారు . రెండు రోజుల్లో ఈ బిల్లులను రాష్ట్ర సమగ్ర శిక్ష అధికారులు పంపాలని టీఎస్ జిహెచ్ఎంఎ పక్షాన కోరుతున్నట్లు తెలిపారు. ఎస్ఎస్సి మార్చి 2026 లో అనారోగ్యము ప్రమాదకర ప్రమాద కారణాలకు గురైన హెచ్ఎం లకు మినహాయింపు ఇచ్చి మార్పు చేయాలని, డీఎస్సీ వెరిఫికేషన్ లో పాల్గొన్న హెచ్ఎం లకు ఎస్ఐలకు సీసీఎల్ మంజూరు చేయగలరని, పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్లకు విద్యార్థుల హాజరుతో సంబంధం లేకుండా మొత్తం వేతనాలు ఇవ్వాలని కోరారు.



వినతిపత్రం అందజేస్తున్న పర్శ చంద్రశేఖర్, రాథోడ్ సుభాష్



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ

## గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం

**- ఎంపిడిఓ ఆల్బర్ట్**

పెంచికల్‌పేట్, మార్చి 5, ప్రభాతవార్త :

మండలంలోని ఎల్కపల్లి రైతు వేదికలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు గురువారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఆల్బర్ట్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో సమర్థవంతమైన అభివృద్ధి సాధించడానికి ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పారిశుధ్యం, మంచి నీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మహేందర్, శిక్షకులు గణేష్, తుకారాం, భాస్కర్, తిరుపతి, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న షీ టీం ఇన్చార్జ్ ఉషారాణి

## మహిళల భద్రత కోసమే షీ టీం

**- మంచిర్యాల జిల్లా షీ టీం ఇంచార్జి ఉషారాణి**

తాండూర్, మార్చి 5, ప్రభాతవార్త :

మహిళల భద్రత కోసమే షీ టీమ్స్ పని చేస్తున్నాయని మంచిర్యాల జిల్లా షీ టీం ఇన్చార్జ్ ఎస్సై ఉషారాణి అన్నారు. మండలంలోని రేచిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షి టీమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు చట్టాల గురించి, డ్రగ్స్ వలన కలిగే అనర్థాలు,జిల్లాలో ఉన్న షీ టీమ్ దాని యొక్క ప్రాముఖ్యత, మానవ అక్రమ రవాణా, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాలు, ఈవ్ టిజింగ్, సోషల్ మీడియా, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమం లో షి టీమ్ కానిస్టేబుల్స్ శ్రవణ్,జ్యోతి, పాఠశాల హెడ్ మాస్టర్ ప్రదీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు

తాండూర్, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలోని రేచిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు బుధవారం రాత్రి వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమం ఆత్మీయ సమావేశంగా నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతి ప్రదర్శనలు, నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా హెచ్ఎం ప్రదీప్ కుమార్, ఉపాధ్యాయులు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు మంచిగా రాసి అత్యుత్తమ మార్కులు సాధించాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకొని భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు.



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

హాజీపూర్, మార్చి 5, ప్రభాతవార్త

సైబర్ నేరాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని హాజీపూర్ ఎస్సై కిరణ్ కుమార్ అన్నారు. గురువారం రోజు సైబర్ నేరాలు,షీ టీమ్స్ పై మెడికల్ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఫోన్ ఓటీపీ, సోషల్ మీడియా దుర్వినియోగం,సైబర్ మోసాలు వంటి వాటిపై మెడికల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత సమాచారం ఎవరికి షేర్ చేయవద్దని, అనుమానస్పద లింకులు, కాల్స్‌కు స్పందించ వద్దన్నారు. ఏదైనా సమస్య ఏర్పడితే పోలీసులను సంప్రదించాలన్నారు.



## గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలి

**- పొనకల్ గ్రామ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్**

జన్నారం, మార్చి 5, ప్రభాతవార్త

ర్భిణీ స్త్రీలు అంగన్వాడి కేంద్రంలో అందించే మంచి పోషకాహారాన్ని తీసుకోవాలని, తల్లికి, బిడ్డకు మంచి పోషకాలు అంది తల్లి, బిడ్డ క్షేమంగా ఉంటారని పొనకల్ గ్రామ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ అన్నారు. గురువారం నాడు మండల కేంద్రములోని పొనకల్ అంగన్వాడి3 కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ఫుడ్ ఐటమ్స్, రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం కేంద్రంలో విద్యార్థులు, పేరెంట్స్ తో మాట్లాడి సిబ్బంది పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలు, బాలింతలు కేంద్రానికి వచ్చి ఇక్కడ అందించే పౌష్టికాహారం తీసుకోవాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పొనకల్ మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, పొనకల్ సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్. కవిత తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడి కేంద్రంలో సరుకులను పరిశీలిస్తున్న సర్పంచ్ సుష్మా భూమేష్



## గ్రామపంచాయతీ, వివో భవనాల నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి

తాండూర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :

మండలంలోని మాదారం త్రీ ఇంక్లైన్ గ్రామ పంచాయతీ, వివో నూతన భవనాల నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని సర్పంచ్ చందనాల రవి కోరారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామపంచాయతీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, వివో భవనాల నిర్మాణ కోసం గత ఆగస్టు నెలలో అధికారులు, నాయకులు భూమి పూజ చేశారని అన్నారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ పేరుతో అధికారులు పనులు ప్రారంభించడం లేదని ఆరోపించారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి గ్రామపంచాయతీ, వివో భవన నిర్మాణ పనులకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ చింతపురి మల్లీశ్వరి, వార్డ్ సభ్యులు చందనాల లత, గొర్లపల్లి కమలాకర్, వాసాల అనిల్ కుమార్, వాసాల సాయి కుమార్, కుర్సెంగ తిరుపతి, కార్యదర్శి తౌఫిక్ పాల్గొన్నారు.



## ఉట్నూర్ ఎఎస్పీగా రుత్విక్ సాయి కొట్టే ఐపిఎస్ నియామకం

ఉట్నూర్,మార్చి 5,ప్రభాతవార్త

ఉట్నూర్ సబ్ డివిజనల్ అధికారిగా ఎఎస్పి రుత్విక్ సాయి కొట్టే ను నియమిస్తూ రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి ఉత్తర్వులను జారీ చేయడంతో, గురువారం పోలీసు ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ అచల్ మహాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి ఉట్నూర్ నూతన ఎఎస్పీగా బాధ్యతలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఇరువురు అధికారులు ఉట్నూర్ సబ్ డివిజనల్ పై పూర్తిగా చర్చించారు. ప్రస్తుతం పరిస్థితులు, శాంతిభద్రతల రక్షణ, చర్యలు వాటిపై జిల్లా ఎస్పీ వివరించారు. 2023 బ్యాచ్‌కి చెందిన ఈ అధికారి గతంలో వేములవాడ ఎఎస్పీగా బాధ్యతలను నిర్వహించి, ఉట్నూర్‌కు బదిలీ అవ్వడం జరిగిందన్నారు.

### సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో

# ప్రతి ఉద్యోగి రక్షణ ప్రమాణాలు పాటించాలి

**జైపూర్, మార్చి 5, ప్రభాతవార్త**



సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో 55వ జాతీయ భద్రతా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఎస్టీపిపి జి.ఎం నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరై, సేఫ్టీ ఫ్లాగ్‌ని ఆవిష్కరించారు. అనంతరం అధికారులు ఉద్యోగులు భద్రతా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిఎం నరసింహారావు మాట్లాడుతూ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో పని చేసే ప్రతి ఉద్యోగి పనిలో, నిత్య జీవితంలో రక్షణ ప్రమాణాలు పాటించాలన్నారు. ఉద్యోగి భద్రతగా ఉంటే అతడి పై ఆధారపడిన కుటుంబం భద్రంగా ఉంటుందన్నారు. సింగరేణి సంస్థ భద్రతకే మొదటి ప్రాధాన్యం ఇస్తున్నదని, ఆ తర్వాతనే ఉత్పత్తి, ఉత్పాదకత అని కొనియాడారు. భద్రతా ప్రమాణాలు పాటిస్తే కంపని అభివృద్ధి చెందుతుందన్నారు. జాతీయ భద్రతా దినోత్సవాలు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో గత 13 సంవత్సరాలుగా జరుపుకుంటున్నామన్నారు. భద్రతా ప్రమాణాల పట్ల ప్రతి ఉద్యోగికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. పని ప్రదేశాలలో భద్రతా పరంగా సూపర్వైజర్‌ల పాత్ర కీలకమని, ప్రతి ఒక్కరు భద్రతా ప్రమాణాలు పాటించే విధంగా సూపర్వైసర్‌లు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. మన లక్ష్యం ప్రమాదాలు లేకుండా ఉత్పత్తిని సాధించడం అని తెలిపారు. అనంతరం రక్షణ పరికరాలు, కిట్లను పరిశీలించారు. 2026 జాతీయ భద్రతా దినోత్సవం ఇతివృత్తం భద్రతను పెంపొందించడానికి ప్రజలను నిమగ్నం చేయండి, అవగాహన కల్పించండి,శక్తివంతం చేయండి. ఈ కార్యక్రమంలో పిసిఎస్ అండ్ ఓ ఎంజి.ఎం. మదన్ మోహన్, పిఎంపిఎల్ ప్లాంట్ హెడ్ అచల్ కపూర్, సోలార్ ఏజీఎం శ్రీనివాస్, ఏ.ఐ.టి.యూ.సి అసిస్టెంట్ పిట్ సెక్రటరీ జోగు పర్వయ్య, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ పంతులా, డీజీఎంలు అజాజుల్లా ఖాన్, శ్రీధర్, శివ ప్రసాద్, వేణుగోపాల్, జనగామ శ్రీనివాస్, కిరణ్ బాబు, వాసుదేవ మూర్తి , స్వామి రాజు, సేఫ్టీ ఆఫీసర్ పులి సురేష్, పిఎంపిఎల్ సేఫ్టీ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ ఇతర అధికారులు, ఉద్యోగులు పవర్ మెక్ ఉద్యోగులు పాల్గొన్నారు.



బాధితురాలు నుండి పలు విషయాలు తెలుసుకుంటున్న ఎస్ఐ

## భార్యను కొట్టిన భర్తపై కేసు నమోదు

**లక్షెట్టిపేట, మార్చి 5, ప్రభాతవార్త**

భార్యను కొట్టిన భర్తపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోపతి సురేష్ తెలిపారు. మున్సిపాలిటీలోని మొదల నెహ్రూ నగర్‌కు చెందిన మంచాల కవితను తన భర్త మంచాల సుధాకర్ అదనపు కట్నం తేవాలని మద్యం సేవించి వచ్చి కొట్టడంతో బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. బాధితురాలు కవితకు సుధాకర్ తో 2009లో వివాహం కాగా ఒక 10 సంవత్సరాల పాప కూడా ఉంది. పెళ్లయిన సంవత్సరం నుండి సుధాకర్ తరచు మద్యానికి అలవాటు పడి భార్యను కొట్టగా పెద్ద మనుషుల సమక్షంలో పలుమార్లు పంచాయతీ పెట్టిన సుధాకర్ కొట్టనని చెబుతూ, మద్యం తాగానని చెబుతూ కూడా తరచూ తన ప్రవర్తన మార్చుకోలేదు. అదే క్రమంలో నిన్న రాత్రి అతిగా మద్యం తాగి వచ్చి తన ఇంటి వద్ద భార్యను అదనంగా 60 వేల రూపాయల కట్నం తేవాలని బూతులు తిడుతూ, కొట్టడంతో ఆమె ఆసుపత్రిలో అడ్మిట్ అయింది. సమాచారం అందుకున్న ఎస్సై బాధితురాలు దగ్గరికి వెళ్లి చికిత్స పొందుతున్న ఆమెను వివరాలు అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసినట్లు అంతేకాకుండా బాధితురాలికి పూర్తి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.

# విద్యార్థుల మానసిక సమస్యలపై టేలిమానస్

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె.సీతారాం**

**ఆసిఫాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:**

జిల్లాలోని ఇంటర్, పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు టేలిమానస్ సేవలు ఎంతో ఉపయోగ పడతాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె. సీతారాం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు మానసికంగా ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తొలి మానస్ సేవలను ప్రారంబించడం జరిగిందన్నారు. తీవ్ర ఆందోళనలకు గురయ్యే విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎవరైనా టోల్ ఫ్రీ నెంబర్ 14416, 18008914416 నెంబర్ కి ఫోన్ చేసి మానసిక ఆరోగ్య సలహాలు పొందవచ్చున్నారు. టేలిమానస్ సేవలు కేవలం హెల్ప్ లైన్ మాత్రమే కాదని ఆపదలో ఉన్న వారికి రక్షణ కవచమని తెలిపారు. టేలిమానస్ సేవల ద్వారా మానసిక వైద్య నిపుణులు క్లినికల్ సైకాలజిస్ట్ లు వివిధ మానసిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో ప్రావిణ్యం ఉన్న నర్సులు కూడా ఉంటారని మరింత సమాచారం కోసం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలోని మానసిక వైద్య నిపుణులను సంప్రదించి సేవలను పొందవచ్చున్నారు.

## పాఠశాలకు పోర్టబుల్ బ్లూటూత్ స్పీకర్ వితరణ

**తాండూర్, మార్చి 5, ప్రభాతవార్త**

మండలంలోని అచ్చలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వరంగల్ కు చెందిన అనురాధరాంబాబు అనే దంపతులు పోర్టబుల్ బ్లూటూత్ స్పీకర్ ను వితరణ చేశారు. పాఠశాల ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఉమాదేవి కి దాతలు పోర్టబుల్ బ్లూటూత్ స్పీకర్ ను అందజేశారు. హెచ్ఎం మాట్లాడుతూ రూ.16800 విలువ గల స్పీకర్ ను పాఠశాలకు అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఏపీసీ చైర్మన్ చిలుకమ్మ, సర్పంచ్ మారిశెట్టి స్రవంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




పాఠశాలకు స్పీకర్ అందజేసిన దాతలు

## ప్రజా పాలన-ప్రగతి పాలన ప్రారంభం

**సారంగాపూర్, మార్చి 05, ప్రభాతవార్త:**

మండలంలోని పలు గ్రామాలలో ఎంపీడీవో లక్ష్మీ మకాంత్ ప్రజా పాలన ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. జాం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, స్వర్ణ పాఠశాలలను సందర్శించి, పాఠశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, భోజనం నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్వర్ణ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని, నిర్మాణంలో నాణ్యత పాటించాలని అధికారులకు, లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బాలిక్ అహ్మద్, ఎంఈఓ మహేందర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, జీపీఓ, సర్పంచులు కరిపి రవళి విలాస్, మల్లేష్, కోనేరు భూమన్న, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.





## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన ఎస్సై విష్ణువర్ధన్

**దండేపల్లి, మార్చి 5, ప్రభాతవార్త**

దండేపల్లి మండలంలోని ద్వారక ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆదిలాబాద్ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ విష్ణువర్ధన్ అండగా నిలిచారు. నర్సాపూర్ గ్రామానికి చెందిన వంగ శంకర్ మల్లవ్వ కుమారుడైన ఆయన, తన సొంత మండలంలోని విద్యార్థులపై మక్కువతో గురువారం 33 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై విష్ణువర్ధన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే క్రమశిక్షణతో కూడిన చదువు అత్యంత అవసరమని అన్నారు. విద్యార్థి దశ అనేది జీవితంలో చాలా కీలకమైనదని, ఈ సమయంలో చెడు వ్యసనాలకు దూరంగా ఉండి లక్ష్యం వైపు సాగాలని సూచించారు. కష్టపడి చదివి భవిష్యత్ తరాలకు బాసటగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్న నర్సయ్య, సీఆర్పీ సురేందర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పుష్కరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

**★ మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్**

**లక్షెట్టిపేట, మార్చి 5, ప్రభాతవార్త**

లక్షెట్టిపేట పట్టణంలోని గోదావరి వద్ద వచ్చే ఏడాది తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న పుష్కరాల ఏర్పాట్లను మంచిర్యాల డిసిపి ఎగ్గిడి భాస్కర్ సార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ.. గోదావరి పుష్కరాలకు అధిక సంఖ్యలో పుణ్య స్నానాలు చేసేందుకు భక్తులు రానున్నారని, వారందరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ స్థలంతో పాటు ఆలయాల వద్ద గోదావరి నదిలో ఏర్పాటులో ఎలాంటి లోపాలు ఉండకూడదని ముందునుండే అధికారులంతా సరిచూసుకోవాలని సూచించారు. పార్కింగ్ స్థలం మొత్తం క్లీన్ చేయించి, వాహనాలు పెట్టుకునేందుకు వీలుగా ఉండేటట్లు చూడాలని ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీసులదేనన్నారు. ఇట్టి విషయంపై అధికారులతో చర్చించారు. డీసీపీ వెంట మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, లక్షెట్టిపేట తాసిల్దార్ దిలీప్ కుమార్, సీఐ రమణమూర్తి, ఎస్సై గోపతి సురేష్ ఉన్నారు.



పుష్కరాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న డిసిపి